


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

07 సెప్టెంబర్ 2025    పేజీలు : 08


## రైతుల పక్షాన
# పోరాడుదాం





- రైతన్నలకు బాసటగా పోస్టర్ విడుదల
- 9న అన్నదాత పోరు కార్యక్రమం
- మాజీ మంత్రి కాకాణి పిలుపు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

రైతులకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 9న అన్నదాత పోరు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా వైసీపీ కార్యాలయంలో అన్నదాత పోరు కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను విడుదల -మిగతా 2లో


# పల్లె పల్లె కదులుతోంది !
## రాజకీయం రగులుతోంది




- అన్ని పార్టీలు పల్లె పోరుకు సిద్ధం
- మూడు నెలల ముందే వేడెక్కుతున్న రచ్చబండ రాజకీయం

**నెల్లూరు బ్యూరో, మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం జనవరిలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతుండడంతో పల్లె సీమల్లో రచ్చబండ రాజకీయం ఊపందుకొంటుంది. ఇప్పటి నుంచే ఓట్ల చేర్పులుపై ఆయా పార్టీల నాయకులు దృష్టి సారించారు. అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి, మరోవైపు వైఎస్ఆర్ సీపీ ఎత్తుకు పైఎత్తులు వేస్తూ పంచాయతీలను గెలుపు బాటలో నిలిపేందుకు మంచి అభ్యర్థుల ను ఎంపిక చేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యా రు. మరోవైపు అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి సభ్యులు పంచాయతీలను తమ అభ్య ర్థులు గెలుపు కోసం కొన్ని పంచాయితీల్లో ఏక గ్రీవాల కోసం ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు. జిల్లావ్యాప్తంగా 722 పంచాయతీ స్థానాలు ఉన్నాయి. వీటితోపాటు జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయి. అలాగే నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికలతోపాటు మున్సి పాలిటీలైన ఆత్మకూరు, కావలి, కందుకూరు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే జిల్లాలో మేజర్ పంచాయతీలుగా ఉన్న బుచ్చిరెడ్డిపాలెం, అల్లూరుకు కూడా పంచాయతీ ఎన్నికలు జరగ నున్నాయి, దీంతో జిల్లావ్యాప్తంగా పల్లె పోరు ఊపొందుకుంది. ఈ పల్లెపోరు స్థానిక శాసన సభ్యులకు అగ్ని పరీక్ష కానుంది. ఏడాది కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి ఈ పల్లె పోరులో స్థానిక సమస్యలు రోడ్ల నిర్మాణం పల్లెసీమ లో అభివృద్ధి ప్రభా వం చూపనుంది. గత ప్రభుత్వం హయాంలో ఐదేళ్లపాటు రోడ్ల నిర్మాణంలో పూర్తిగా వైఫల్యం చెందారన్న ఆరోపణలు, విమర్శలు, ప్రజల్లో అసహనం ఏర్పడింది. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత ఉన్నందువల్ల ఎన్డీఏ కూటమికి ప్రజలు పట్టం కట్టారు. ఈ నేపథ్యం లో ఏడాది పాలనలో రోడ్ల నిర్మాణం శరవే గంగా కావడంతో ప్రజల్లో -మిగతా 2లో



## అనుమతులు అతిక్రమించిన నిర్మాణాలకు
# ఛార్జ్‌షీట్లు దాఖలు చేయండి

- కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరపాలక పరిధిలో పట్టణ ప్రణాళిక విభాగం నిర్మాణ అనుమతులు అతిక్రమించి నిర్మిస్తున్న భవనా లను గుర్తించి ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలని కమిష నర్ వైఓ నందన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానిం గ్ కార్యదర్శులను ఆదేశిం చారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ సమయంలో తప్పనిసరిగా అనుమతులు, ప్లాన్ నమూనాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలా ప్రదర్శించని భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. నిర్మాణ అనుమతుల నిబంధనల ను ఉల్లంఘించిన వారికి సీఓ, పీఓ నోటీసులు జారీ చేసి ఛార్జ్‌షీట్ ఓపెన్ చేయించాలని సూచించారు. -మిగతా 2లో

## మార్కెట్ సమస్యలను పరిష్కరించాలి

ఏఎంసీ ఛైర్మన్‌తో మార్కెట్ అసోసియేషన్ నేతల భేటీ



వివరాలు 8లో

## గెలుపోటములు ముఖ్యం కాదు



టీడీపీ నేత కోడూరు కమలాకర్ రెడ్డి

బాల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి శిక్షణ శిబిరం ప్రారంభం

## గిరిజనుల సమస్యల
# పరిష్కారమే లక్ష్యం

ఆర్డీవో అనూష



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు శనివారం -మిగతా 2లో

# ఉచ్చిని అభినందించిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమింపబడ్డ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్‌ను వారి నివాసంలో రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య సభ్యులు కలిసి సత్కరించి అభినందించారు. తెలుగుదేశం పార్టీ భువనేశ్వరి ప్రసాద్‌ను డైరెక్టర్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భువనేశ్వరి ప్రసాద్ గతంలో కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా బ్రాహ్మణ సమాజానకి సేవ చేయడమే కాకుండా మున్సిపల్ కార్పొరేటర్‌గా 14వ డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యుడుగా ఓటర్ల జాబితాను క్రమబద్ధీకరించడంలో కీలకపాత్ర వహించి నగరంలో దాదాపు 34 వేల దొంగ ఓట్లు తొలగించడంలో సఫలీకృతమై పార్టీ నాయకుల ప్రశంసలు పొందారని చెప్పారు. గత ప్రభుత్వ వైఫల్యాలపై చేసిన పోరాటంలో దాదాపు 16 పైగా పోలీస్ కేసులు భువనేశ్వరి ప్రసాద్‌పై నమోదు కావడం ఆయన పోరాట పటిమకు నిదర్శనమని కొనియాడారు. నిబద్ధత కలిగిన ఉచ్చిని తెలుగుదేశం పార్టీ గుర్తించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, వేదం హరిప్రసాద్, కారంచేటి మల్లికార్జున, కెఎల్ నారాయణ, కొత్తపల్లి విజయకుమార్, జె.నారాయణ రావు, సింగరాజు నాగార్జున, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయంగా యూరియా సరఫరా



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిరంతరాయంగా యూరియాను సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2471 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు పేర్కొన్నారు. రాబోయే 10 రోజుల్లో మరో 500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నట్లు చెప్పారు. రైతులు తప్పనిసరిగా తమ వేలిముద్రలు నమోదు చేసుకుని ఆధార్ అధీకృత విధానం ద్వారా యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల తగిన మోతాదు మేరకు మాత్రమే యూరియాను వినియోగించాలని, అధికంగా ఎరువులను వినియోగిస్తే చీడ పీడల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున నిర్దేశించిన మోతాదులోనే యూరియాను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. రైతులకు ఎలాంటి అంతరాయము కలగకుండా రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ఎవరైనా అధిక ధరలకు యూరియా అమ్మితే సమీపంలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు. రైతులు ఎవరైనా సరే యూరియా సరఫరాలో ఇబ్బందులు వున్నట్లయితే టోల్ ఫ్రీ నెంబరు 8331057285లో సంప్రదించాలని, రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా, సమయానుకూలంగా అందుతున్న యూరియాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# రైతుల పక్షాన పోరాడుదాం

*(మొదటి పేజీ తరువాయి)*

చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలోని అన్ని ఆర్డిఓ కార్యాలయాల ఎదుట రైతులతో కలిసి నిరసన తెలియజేసి, రైతుల పక్షాన అధికారులకు వినతి పత్రం అందజేస్తామన్నారు. రాష్ట్రంలో రైతులు ఎరువుల కొరత వలన యూరియా కోసం క్యూలలో నిలబడి అవస్థలు పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా, రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు అందాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్‌కి తరలివెళ్లిపోతూ.. కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపించారు. వ్యవసాయ శాఖ 50 శాతం కంటే ఎక్కువ యూరియా డీలర్లకు ఇవ్వడంతో బ్లాక్ మార్కెట్‌ను నిరోధించలేకపోతున్నారు. యూరియా లేక పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నెల్లూరు జిల్లాలో పుట్టి (850 కేజీల) ధాన్యానికి గిట్టుబాటు ధర రూ.19,770లు ఉంటే, దానికంటే తక్కువగా అమ్ముకొని రైతులు నష్టపోతున్నారన్నారు. రైతాంగం ఒక ఎకరాకు 20 వేల రూపాయలు నష్టపోతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు, మద్దతు ధర అందించేందుకు ముందుకు రావడం లేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలపై దృష్టి పెట్టేలా, ఒత్తిడి తెచ్చేందుకు 9వ తేదీ అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా



రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియా రైతు ముంగిటకే పంపిణీ చేశారు. 260 రూపాయలు ఉన్న యూరియా బస్తా, 400 నుండి 600 రూపాయలకు బ్లాక్ మార్కెట్‌లో రైతులు కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పారదర్శకంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులకు యూరియా అందించాలనేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి, రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని, నష్టపోయిన రైతులకు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని మొదటి ఏడాది రైతులకు ఇవ్వకుండా ఎగ్గొట్టాడని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి 54 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందిస్తే చంద్రబాబు 46 లక్షల మందికే అన్నదాత సుఖీభవ పథకం పరిమితం చేశారని చెప్పారు. చంద్రబాబు మొదటి విడత ఎగ్గొట్టి, రెండవ విడతలో 8 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ ఎగనామం పెట్టాడని, రైతులకు పెట్టుబడి సహాయం లేక అధిక వడ్డీలకు అప్పులు తీసుకుంటున్నారు. నెల్లూరు డివిజన్‌లో నెల్లూరు నగరంలోని వీఆర్సీ కూడలిలోని మహనీయుడు బిఆర్.అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించడం జరుగుతుందని, కావలి పట్టణంలో ఉదయగిరి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు సాగనున్న నిరసన దీక్ష. చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆనం విజయ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లె కదులుతుంది..

*(మొదటి పేజీ తరువాయి)*



ఉన్న అసహనం తొలగిపోయింది. అయితే ఏడాది పాలన తర్వాత స్థానిక పల్లె పోరు విచ్చేస్తుండడంతో విజయ దరహాసం ఎవరిని వరిస్తుందోనన్న ఆతృత అన్ని పార్టీల్లో నెలకొంది. స్థానిక ఎన్నికల్లో పంచాయతీల గెలుపుపై ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్ద మార్కులు ఎవరికి ఎక్కువ వస్తాయో.. అవి మంత్రివర్గ విస్తరణకు ఉపయోగపడతాయో.. ఎన్నికలు జరిగిన అనంతరం తేలాల్సి ఉంది. అయితే పంచాయతీలతో పాటు, జడ్పిటిసి, ఎంపిటిసిలకు, ఆత్మకూరు, కావలి, కందుకూరు మున్సిపాలిటీలకు, నెల్లూరు కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుగుతుండడంతో ఈ ఎన్నికలు అధికార ఎన్డీఏ కూటమికి, ప్రతిపక్ష పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. ఎన్నికలు మూడు నెలల ముందే అంటే జనవరిలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయానికి వస్తుండడంతో స్థానిక ఎమ్మెల్యేలు, నాయకులు పల్లె బాట పట్టారు. ప్రజలు మనుషులు గెలుచుకునేందుకు ఆయా పార్టీల వాళ్ళ స్థానిక నాయకులతో పాటు, కార్యకర్తలను సమాయత్వం చేసి పల్లెల్లో ప్రజా సమస్యలపై అన్ని పార్టీలు దృష్టి సారిస్తుండడంతో పల్లెల్లో పల్లె పోరు ఊపొందుకుంది. ఏది ఏమైనా అన్ని పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల వేడి క్రమేనా రాజుకుంటుంది.

## అనుమతులు అతిక్రమించిన నిర్మాణాలకు
## ఛార్జ్‌షీట్లు దాఖలు చేయండి



*(మొదటి పేజీ తరువాయి)*

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు తీసుకోకుండా భవనాలను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వారిని గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. సమావేశంలో నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ మురళి, రఘునాథ రావు, టిపిఓ సతీష్, టిపిబిఓలు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

కందుకూరు సబ్ కలెక్టర్, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయాల్లో ప్రత్యేకంగా గిరిజన సమస్యలపై అధికారులు అర్జీలు స్వీకరించారు. నెల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్డిఓ అనూష గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. పెద్ద సంఖ్యలో గిరిజనులు విచ్చేసి ఇళ్ల స్థలాలు, ఇల్లు, ఆధార్ కార్డులు, భూ సంబంధిత సమస్యలపై తమ అర్జీలు అందజేశారు. గిరిజనులు అందజేసిన అర్జీలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ అనూష స్పష్టం చేశారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేటలోని పాత కరెంట్ ఆఫీస్ దగ్గర నూతనంగా అదనపు 100 కేవిఏ ట్రాన్స్‌ఫార్మర్ శనివారం ఏర్పాటు చేశారు. దీంతో విశ్వనాథరావు పేట, ఇబ్రాహీంపేటకు సంబంధించి లోడ్ డైవర్షన్ చేసిలో ఓల్టేజ్ సమస్యను ఏర్పడదని బోగోలు మండల విద్యుత్ ఏఈ జదరాయి తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, లైన్‌మెన్ బ్రహ్మయ్య ఇతరులు పాల్గొన్నారు.



# స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ సూపర్ సక్సెస్




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ కావడంతో ఉదయగిరి నియోజకవర్గంలోని మహిళా మణులు, వింజమూరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బంగ్లా సెంటర్ నుండి, ఎస్వీఎస్ కళ్యాణమండపం వరకు చంద్రన్న నినాదాలతో, హోరెత్తిస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యఅతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. మన ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారు. ఆడపడుచులంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వెనలేని అభిమానమని, వారిని స్థితిమంతులను చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. గడిచిన ఏడాది కాలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపకం, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి పథకం, అద్భుతంగా అమలు చేశారన్నారు. వక్తులు మాట్లాడుతూ.. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నియోజక అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. గడిచిన సంవత్సర కాలంలో సుమారు 200 కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. మహిళల ఉపాధి కోసం ప్రయత్నం చేస్తున్నారని, పరిశ్రమల ద్వారా అది సాధ్యమన్నారు. మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో నూతన వరవడి సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రం అగ్రగామిగా నిలవాలంటే, కూటమి ప్రభుత్వం పాలన కొనసాగాలని తెలిపారు. అనంతరం అతిధులను, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్‌అజీజ్ మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శిలు మన్నేటి వెంకటరెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, ఎంపీపీ మెట్టుకూరి శిరీషా, మాజీ జెడ్పిటిసి సభ్యులు, కలివేల జ్యోతి, తెలుగు మహిళ అధ్యక్షురాలు,కోడవ కంతి భాగ్యమ్మ, స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ, టెలికాం అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష, తెలుగు మహిళ అధ్యక్షు రాళ్లు అప్ప సాని హాజరతమ్మ ,నూతల పాటి జయలక్ష్మి, పి బాల చెన్నమ్మ, అక్కమ్మ, వేమూరి భాగ్యలక్ష్మి, కుంకు జయలక్ష్మి, సీమిలి శ్రీదేవి, మొక్క సుజాత, మేదరమెట్ల సునీత, వి అనురాధ, టిడిపి సెక్రెటరీ, వంటేరు పద్మమ్మ, ఎంపీటీసీ సభ్యులు, వనిపెంట హైమావతి, వైభవాని, మట్ల శాంతి, తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, సర్పంచులు, నల్లగొండ సృజన, ఉప్పు రేట్ల సుబ్బలక్ష్మి, గాజులపల్లి భారతి, పెండ్యాల పద్మ, మతకాల తిరుపతమ్మ, సత్తెనపల్లి వరలక్ష్మి, నాగినేని ఆదిలక్ష్మమ్మ, తెల్ల గొర్ల సుశీలమ్మ, కందుల నాగేశ్వరి, ఉండేలా నాగమ్మ, పి హజరతమ్మ, మొక్క సుజాత, గోగుల మంజుల, బుర్రి శ్రీవాణి, ఉన్నం సరస్వతి,మండల కన్వీనర్లు గూడ నరసారెడ్డి, సిహెచ్ బయన్న, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మధు మోహన్ రెడ్డి, చంద్ర మధుసూదన్ రావు, పేలపూడి వెంకటరత్నం, ఉండేలా గురువారెడ్డి, కప్ప ప్రభాకర్ రాజు,పోలినేని చంద్రబాబు నాయుడు,పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, సీనియర్ నాయకులు, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు,వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి,ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, కూనల వెంకటేశ్వర్లు, చీకుర్తి రవీంద్రబాబు, చల్లా శ్రీనివాసులు యాదవ్, పాములపాటి మాల్యాద్రి, పీవీ నాయుడు, గాలి రామ్మోహన్ నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, పేరం సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కటకం ప్రసన్నకుమార్, బండారు సత్యనారాయణ, ముంతా శ్రీనివాసులు యాదవ్, నల్లి పోగు నరసింహులు, బొజ్జ నరసింహులు, మట్ల నాగయ్య, నల్లి పోగు రాజా, దాసరి అశోక్, పోలినేని రమేష్, వేలూరి వెంకటేశ్వర్లు, గోరంట్ల నరసింహ, గొడుగులూరి మాలకొండ రాయుడు, ఆంద్ర బాల గురువారెడ్డి, సంధి రెడ్డి నాగేశ్వరరావు, యారవ కిష్టయ్య, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, గువ్వల కృష్ణారెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, దాట్ల రమణారెడ్డి, బొల్లినేని వెంకట రామారావు, పూనూరు భాస్కర్ రెడ్డి, చింతా సుబ్బారెడ్డి , వర్తినేని వెంకటేశ్వర్లు,వేమూరి దొరస్వామి నాయుడు, టీవీ సుబ్బారావు,ఎం రాఘవరెడ్డి, కే కొండప నాయుడు, తాతయ్య, మాధవరావు, బి వెంకయ్య, పాముల సుబ్బరాయుడు, రావెళ్ల నాగేంద్ర, కామేపల్లి వెంకటరత్నం, వెంకటనారాయణ, పులిచర్ల వెంకటనారాయణ,డేగ మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌ను సందర్శించిన ఇన్‌చార్జ్ సీఈఓ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్ రావు సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన మండల పరిషత్ కార్యాలయం సంబంధించి రికార్డును పరిశీలించారు. అదేవిధంగా కార్యాలయ సిబ్బంది అక్రమంగా సమయపాలన పాటించేలా విధి నిర్వహణలో అలక్ష్యం లేకుండా చూసుకోవాలని ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డికు తెలిపారు. మండల పరిషత్ వచ్చే నిధులను ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయాలని పంచాయతీల అభివృద్ధికి తగిన ప్రాధాన్యతనిస్తూ కృషి చేయాలన్నారు. జనరల్ ఫండ్‌లో ఉన్న 68 లక్షలు 15వ ఫైనాన్స్ ద్వారా వచ్చిన 28 లక్షలను మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ నిధులను అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. కడప జిల్లా బద్వేల్‌కు చెందిన వేణ గోపాల్ పని నిమిత్తం మోటార్ బైక్ పై ఉదయగిరికి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా కళాశాల నుంచి ఇం టికెళుతున్న ఓ విద్యార్థి బైక్తోతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వేణుగోపాల్ కాలికి తీవ్ర గాయం కాగా, విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వేణుగోపాల్ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తలరించారు. అనంతరం అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు తరలించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎంపీపీ మూలే పద్మజా వినయ్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థికి మంచి మార్గాన్ని చూపాల్సిన గురుతర బాధ్యత గురువుపైనే ఉందని, గరువులను శిష్యులు భక్తి శ్రద్ధలతో పూజించడం భారతీయ సంప్రదాయమన్నారు. విద్యార్థులను ఉన్నతస్థానంలో నిలిపేం దుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మరువలేనివన్నారు. మండలంలోని 24మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు తోట శ్రీనివాసులు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్‌కుమార్‌రెడ్డి ఉపాధ్యాయులు సీఆర్‌ఎంటీలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కష్టాలు తీర్చండి సారూ..

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని యాదవపాళెంకు గత వారం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్షఫార్మర్ మరమ్మత్తులకు గురి కావడంతో ఈ దుస్థితి నెలకొంది. అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు చేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గుక్కెడు నీటి కోసం కష్టాలు పడుతున్నామని ఆ ప్రాంత ప్రజలు వాపోయారు. నగదు వెచ్చించి ట్యాంకర్లు కొనుగోలు చేసి నీటి అవసరాలు తీర్చుకోవాల్సిన దుర్భర నెలకొందని వా పోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి ఇబ్బందులు తీర్చాలని కోరారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లాను వివరణ కోరగా ట్రాన్స్‌ఫార్మర్‌ను బాగు చేయించేందుకు తీసుకెళ్లారని, రాగానే ఏర్పాటు చేసి నీటి సమస్య తీరుస్తామన్నారు.

## రంగనాథుని పవిత్రోత్సవాల ఆరవ రోజు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు పవిత్రోత్సవాలు సందర్భంగా ఆరవ రోజు శనివారం ఉదయం 9.30 గంటలకు నిత్యహోమాలు, 11.30 గంటలకు తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు గోపురోత్సవం రాత్రి 7.00 గంటలకు హోమాలు, తీర్థప్రసాదాలు వినియోగం నిర్వహించడం జరిగింది. ఉభయకర్తలు 'శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి భక్త బృందం, నెల్లూరు' వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం



- జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 7వ తేదీన రాహు గ్రస్థసంపూర్ణ చంద్రగ్రహణమని ఇది పూర్వాభాద్ర నక్షత్రం-1 వపాదంలో కుంభరాశిలో జరుగుతుందని జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ అన్నారు శనివారం ఆయన శ్రీ చక్ర గాయత్రి జ్యోతిషాలయంలో **మేజర్‌న్యూస్‌**తో మాట్లాడారు. చంద్రగ్రహణం పాక్షిక స్పర్శ రాత్రి 9.57 నిమిషాల నుండి ప్రారంభమై సంపూర్ణ స్థితికిరాత్రి 11.00గంటలకు చేరుకుంటుందన్నారు. గ్రహణం విడుపు రాత్రి 12.22 నిమిషాలకు ప్రారంభమై రాత్రి 1.26 నిమిషాలకు ముగుస్తుందని జ్యోతిష శిరోమణి తెలియజేశారు. పూర్తి గ్రహణ పుణ్య కాలం మూడు గంటల 29 నిమిషాలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సంపూర్ణ చంద్రగ్రహణం బింబ దర్శన కాలం ఒక గంట 22 నిమిషాలని ఆయన అన్నారు. కుంభ, మకరం, వృశ్చిక, కర్కాటక రాశుల వారికి దోషము ఉంటుందని జ్యోతిష శిరోమణి ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ధనస్సు ,కన్య, వృషభం, మేష రాశుల వారికి యోగం ఉంటుందన్నారు. దోష రాశులు వారు గ్రహణం అనంతరం తొమ్మిది రోజుల్లోగా బియ్యం (1250 గ్రాములు) మినుములు (1250 గ్రాములు) ముల్లంగి(1250 గ్రాములు) దానము చేసి ఏక రుద్రాభిషేకం, దేవి ఖడ్గమాల పూజలు చేయించుకోవాలని జ్యోతిష శిరోమణి అన్నారు.

# అభివృద్ధి చేయలేకనే ఆరోపణలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఏ కిస్తీపురం పంచాయతీ పరిధిలో సర్పంచ్ డి.రమణారెడ్డి గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి చేయలేక తనుఅభివృద్ధినీ అడ్డుకుంటున్నానని ఆధారమైన ఆరోపణ చేస్తున్నారని మాజీ సర్పంచ్ దాట్ల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చింతలపాలెం గ్రామంలోనీ వడ్డిపాలెంలో గడిచిన 3నెలల నుండి త్రాగునీటి సమస్య నెలకొని ఉందని ఆ ప్రాంత వాసులకు త్రాగునీటి అవసరాలు తీర్చాల్సిన సర్పంచ్ ఆ పని చేపట్టకపోగా సాగు చేసుకుంటున్నా వ్యవసాయ భూమిలో బోరు సమీపంలో సాగు నీరు ఇవ్వాలని సాకుతో కక్ష సాధింపులో భాగంగా తాను బోరు వెయ్యాలని చూడడంతో తాను వ్యతిరేకించాను. తప్ప బీసీ కాలనీవాసులకు నిజంగా త్రాగునీరు ఇవ్వాలనుకుంటే ఊరు విశాలమైనదని ఎంతో ప్రభుత్వ భూమి కలిగి ఉందని అనేక ప్రాంతాలలో బోరువేసే అవకాశం ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా తనను ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో సర్పంచ్ త్రాగునీటి సమస్యను రాజకీయం చేస్తూ ఆ కాలనీవాసులను ఇబ్బందులు పెడుతున్నాడు. తప్ప చిత్తశుద్ధితో పనిచేయలేదన్నారు. అలాగే ఎస్టి కాలనీకు పది లక్షల రూపాయలు నిధులు సిసి రోడ్డు ఏర్పాటుకు మంజూరు అయితే ఇప్పటికీ కూడా రోడ్లు ఏర్పాటు చేయలేదన్నారు. ఉపాధి హామీ కూలీలు కొత్త జాబ్ కార్డ్ కావాలన్నా ఇంకా ఏదైనా సమస్య వచ్చిన తనకు నచ్చనీ వారిపై కక్ష కట్టి సర్పంచ్ సంతకం పెట్టకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఈ విషయం అధికారులు గ్రామానికి విచ్చేసి విచారించిన అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు రాజకీయాలను పక్కనపెట్టి తానే స్వయంగా వెళ్లి ఎంపీడీవోకు గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారంకు తాత్కాలికంగా తమ బంధువుల నివాసంలోని బోర్ల వద్ద నుండి పైప్ లైన్ వేసుకోవాలని కూడా సూచించాను కానీ సర్పంచ్ ముందుకు రాకపోవడంతో అధికారులు కూడా



మౌనం వహిస్తున్నారు. సమస్య ఉందని ఎవరైనా చెబితే చెప్పిన వారి చేత సమస్యను పరిష్కరించుకోండి అంటూ సర్పంచ్ నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించగలరని ఆయన తెలిపారు.

# సమగ్ర శిక్ష పథకంలో భాగంగా ప్రత్యేక మెడికల్ శిబిరం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలంలో సమగ్ర శిక్ష పథకం ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల విద్యార్థుల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపు శనివారం వెంకటాచలం జడ్పీ హైస్కూల్‌లో జరిగింది. ఈ శిబిరాన్ని అదనపు పథక సమన్వయ కర్త డి.వేంకట సుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సమగ్ర శిక్ష పథకం కింద అందే ప్రతి పథకం అర్హత గల ప్రతి విద్యార్థికి చేరేలా తగిన చర్యలు తీసుకుంటున్నాం. పథకాలను విజయవంతంగా అమలు చేయడంలో ఉపాధ్యాయులు, ఈఆర్‌టీఎస్, ఐఈడిఎస్, సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలి" అని పేర్కొన్నారు. 6 నుండి 18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు చెవి, కంటి, శారీరక, మానసిక విభాగాలలో నిపుణులైన "అలింకో" (ఆర్టిఫిషల్ లింబ్స్ మన్యాఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉపకరణాలను సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఒ పెంచలయ్య, ఐఈ కోఆర్డినేటర్ పి. ప్రసాద్ రావు, మండల ఎంఈఓలు ప్రేమ్ సుధీర్ బాబు, శ్రీనివాసులు రెడ్డి, పొదలకూరు ఎంఈఓ శోభనాద్రీశ్వర రావు, జడ్పీ హైస్కూల్ హెచ్.ఎం. లత పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక నాయకులు నాగార్జున రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, జనసేన నాయకులు సురేష్ నాయుడు మెడికల్ క్యాంపులో పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించారు.

### పాలకుల ఆలోచన విధానం మారకపోతే.. పచ్చని పొలాలు

# బీడు భూములుగా మారుతాయి

- నెల్లూరు జిల్లా వ్యవసాయ రంగంను ప్రభుత్వం విస్మరించింది
- బీజేపీ నేత మిడతల రమేష్ సూచన



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో సంవత్సరానికి మూడు పర్యాయాలు వరిసాగు చేస్తున్నారు. రాష్ట్రంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మాత్రమే రైతులు వరిసాగు చేస్తుంటారు. ఏ ప్రభుత్వాలైన గోదావరి జిల్లాల సాగును అనుసరించి పంటల సీజన్ నిర్ణయిస్తున్నారు. ఆ పంటలనే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. సంవత్సరం పొడుగునా పంటలు చేసుకుంటూ పోతే ప్రభుత్వానికి ఏమి సంబంధం అనే పాలకుల ఆలోచన విధానం మంచిది కాదు. 30వేల మంది కవులు రైతులు మద్దతు ధర లేక నష్టానికి పంటలు అమ్ముకున్నారు. నెల్లూరు జిల్లాలో నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఆదుకోకపోతే వ్యవసాయ పచ్చని భూములు బీడు భూములుగా మార్తాయని అధికారులు గుర్తించాలని రమేష్ కోరారు. బిజెపి నేత వినయ్ నారాయణ కిసాన్ సంఘ్ నేత హరి సర్వోత్తమ రెడ్డిలు సమావేశంలో రైతుల పక్షాన అభిప్రాయం తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో.. ఆధార్ సేవలు



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో సీతారామపురం సచివాలయంలో ఆధార్ సేవలు ప్రారంభమయ్యాయని సీతారామపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవర వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వికాస్‌బాబు, తెలిపారు. సీతారామపురం పంచాయతీ, చుట్టుపక్కల పంచాయతీ ప్రజలు ఆధార్ సేవల కోసం గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి ఇతర పంచాయతీలకు, ఉదయగిరి లాంటి సుధీర ప్రాంతాలకు సీతారామపురం పోయేవారని ఈ సమస్యను సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్య కుమారి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకుని పోయారని వెంటనే స్పందించిన ఆయన మండల కేంద్రమైన సీతారామపురంలో ఆధార్ సేవలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియపరచి సమస్యను పరిష్కరించారని తెలిపారు. దీంతో సీతారామపురం, మారంరెడ్డి పల్లి, పంచాయతీ ప్రజలకు ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు అయింది. ఈ కార్యక్రమంలో నాయకులు జాషువా, ఇబ్రాయిల్, శేఖర్‌లు పాల్గొని ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు.

## అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పది

▶ మండల వైకాపా కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదని మండల వైయస్సార్సీపి కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం బ్రహ్మదేవి గ్రామపంచాయతీ గమల్లపాలెం సెంటర్ వద్ద గణపతి మహోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి ఆశీస్సులు పొందారు. గణపతి భక్తులు మారు బోయిన నాగరాజు తన తండ్రి మారు బోయిన వెంకటయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా మెట్టాప్రారంభం చేశారు. వందలాది మంది భక్తులకు రుచికరమైన ఆహారాన్ని దాతలు అందించారు. ఉత్సవ కమిటీ సభ్యులు వైకాపా కన్వీనర్ మెట్టాకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యురాలు హైమావతి, మాజీ జెడ్పిటిసి శివప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జమీల్, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్(అగ్ని) కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాటి చేనేతలు కోసం చింతలపూడి సాయం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పాటూరు గుమ్మల దిబ్బ చేనేత క్లస్టర్ 86మంది లబ్ధిదారుల కట్టవలసిన ప్రాథమిక మొత్తం 1,26,000 రూపాయలను లబ్ధిదారులు తరపున చెక్కును అందజేసిన మనసున్న దాత, గొప్ప మనిషి ఇనమడుగు గ్రామ వాస్తవ్యులు పద్మశాలి సంఘ గౌరవ అధ్యక్షులు చింతలపూడి పెంచలయ్య శనివారం చేనేత జోళి శాఖ కార్యాలయంలో క్లస్టర్ నోడల్ అధికారి ప్రసాద్ రావుకి, చేనేత జోలి శాఖ అభివృద్ధి అధికారి బాలసుబ్రమణ్యం చేతికి 1,26,000 చెక్కును అందజేశారు. సమాజంలో మానవత్వం కనుమరుగవుతున్న రోజుల్లో సాటి చేనేతలు కోసం ఇంత పెద్ద మొత్తంలో సహాయం చేయడం ఎంతో గర్వకారణం, ఇలాంటి మానవత్వం మంచి మనసున్న చింతలపూడి పెంచలయ్య కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుచున్నామని జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు బుధవరపు బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ వెంకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జానపద రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా వలిపి మునిస్వామి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం పంచాయతీ వడ్డీపాలెం గ్రామానికి చెందిన వలిపి మునిస్వామి, ఆంధ్రప్రదేశ్ వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. మండల, జిల్లా స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించిన ఆయన ప్రస్తుతం టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. తన నియామకంపై వలిపి మునిస్వామి హర్షం వ్యక్తం చేస్తూ, ఈ పదవి రావడానికి కృషి చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి, టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జితో విధులకు హాజరు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఆత్మగౌరవ సమస్యకు కారణమవుతున్న వాలంటరీ విధులను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. సచివాలయ ఉద్యోగ ఐక్యవేదిక పిలుపుమేరకు ఎంపీడీవోకి శనివారం భోజన విరామ సమయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో తమ సమస్యలను పరిష్కరించాలని పరిష్కరించాలని అదనపు పని భారం తగ్గించాలని కోరుతూ ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశామన్నారు, ఉద్యోగుల పని భారం బాధను పలుమార్లు అధికారులకు వినతి పత్రం ద్వారా తెలియజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని మరింత దిగజారుస్తూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రాణవాయువు లాంటి



సచివాలయ ఉద్యోగులు శక్తిని నిర్వీర్యం చేసేలా అధికార వర్గాలుప్రవర్తిస్తున్నాయన్నారు. అందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు గతంలో వాలంటీర్లు ఒక క్లస్టర్ కు పరిమితమై నిర్వహించిన విధులను సచివాలయం ఉద్యోగులకు ఒకటి కంటే ఎక్కువ క్లస్టర్లకు మ్యాపింగ్ చేసి బలవంతంగా ఇంటింటికి తిరిగే విధులు అప్పగిస్తున్నారన్నారు. వాట్సప్ సర్వీసెస్ సంబంధించి అవగాహన ప్రతి ఇంటికి బలవంతంగా సర్వీస్ నమోదు చేయాలని అధికారులు ఇచ్చిన సాధ్యం కానీ ఆదేశాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలు అంకిరెడ్డి విద్యార్థిని విద్యార్థులు అందరినీ సమావేశపరిచారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురువులకు గురువు లాంటి వారిని పూజనీయులు తత్వవేత్త అయినా ఆయన జన్మదినాన్ని గురుపూజోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు ఆయన 1888 సెప్టెంబర్ 5వ తేదీన తిరుత్తని గ్రామంలో జన్మించారు. ఆయన తన విద్యాభ్యాసం చెన్నైలోనే జరిగిందని ఆయనలో ఉన్న తల్లిదండ్రుల పట్ల ప్రేమ అభిమానాలకు ఉదాహరణగ రాధాకృష్ణన్ చదివేటప్పుడు బడి నుంచి ఇంటికి రాగానే తల్లిదండ్రుల పాదాలకు నమస్కారం చేసి వారి పాదాలను సుశిమెత్తగా నిమిరే వాడని తెలిపారు. అదేవిధంగా ఆన్లైన్ లో ఉన్న గొప్పతనానికి నిదర్శనంగా తన పుట్టిన రోజును వ్యక్తిగతంగా జరుపవద్దని ఉపాధ్యాయులందరికీ అంకితం చేయాలని అందుచేత ప్రతి సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే విధంగా నాటి కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు ఆనాటి నుండి సెప్టెంబర్ 5వ తేదీనే గురుపూజోత్సవంగా జరుపుకుంటూ ఉన్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు బరువుల పట్ల గౌరవ భక్తి ప్రపత్తులతో ఉండాలని క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలమని తెలిపారు. గతంలో గురుకులాలకు వెళ్లి చదివే సమయంలో గురువులు ఆశీస్సులను అనేక పరీక్షలకు గురిచేసి తదుపరి తన ఆశ్రమంలో చేర్చుకునే వారిని అలాంటి పరిస్థితి ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలో ప్రాథమిక పరీక్ష నిర్వహించి చేర్చుకుంటున్నారన్నారు. విద్యార్థులు జీవితంలో బంగారు భవిష్యత్తును అనుభవించేందుకు సుశిక్షితమైన శిక్షణను పొంది అత్యున్నత స్థానాలను పొందాలని ఆకాంక్షించారు కావున నేటి విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగి చదువు పట్ల అంకిత భావంతో నెలకి ఉన్నత శిఖరాలలో ప్రకాశించాలని ఆకాంక్షించారు. అయితే ఈ కార్యక్రమ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులుగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా చక్కని బోధనను తన జూనియర్లకు అందించారు వారు పొందిన అనుభూతిని యాజమాన్యంతో ఉపాధ్యాయ బృందంతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యు.వెంకటరెడ్డి ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి డి.కృష్ణారెడ్డి ఉపాధ్యాయ బృందం షేక్ మహమ్మద్ జానీ బాబా, డి.శ్రీనివాసులు ఎస్కె షకీలా శ్రీనివాస్ జయరామిరెడ్డి మమత వై.శ్రావణి భాను నాగలక్ష్మి తేజస్విని శిరీష రాధ విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

# జనసేనాని అడుగుజాడల్లో నెల్లూరు జనసైనికులు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని జనసేన ఆధ్వర్యంలో వారి నేత జనసేనాని అడుగుజాడల్లో తాము నడిచే విధంగా ఆయన స్ఫూర్తితో నగరంలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ వనంతోపు, మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ భగత్ సింగ్ కాలనీ, కేఎన్ఆర్ మున్సిపల్ హై స్కూల్ బీవీ నగర్, వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 20మంది ఉపాధ్యాయులకు శనివారం ఆయా పాఠశాలల విద్యార్థుల చేత నూతన వస్త్రములతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గుణుకుల కిషోర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేదీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిననా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని రెండు వేల మంది ఉపాధ్యాయులకు వస్త్రములను బడి పిల్లల చేత ఇప్పించి సత్కరించిన స్ఫూర్తితో తాము నెల్లూరు పరిధిలోని వివిధ మున్సిపల్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు సన్మానించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమకు ఇచ్చిన ఈ గౌరవానికి సంతోషం వ్యక్తపరుస్తున్నామని, గురువులను గౌరవించే మన సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుచుటయే కాకుండా, త్రికరణశుద్ధితో ఆ ధర్మాన్ని ఆచరించే



పవన్ కళ్యాణ్ మన రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి కావడం గర్వకారణమని పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ఈ సందర్భంగా జనసేనానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సయ్యద్ జమీర్, సింగంశెట్టి శ్రీరామ్, ఎటూరి రవి, బత్తిన శ్రీకాంత్, గుర్రం కిషోర్, సుధా మాధవ్, శ్రీపతి రాము, వెంకట్ యాదవ్, రాజేష్ శ్రీకాంత్ వీర మహిళలు వరలక్ష్మి లతా కృష్ణవేణి సుభాషిని కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో తనిఖీలు చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక జేమ్స్ గార్డెన్, వెంకట్రామాపురం ప్రాంతంలో జరుగుతున్న భవనాల డెమోలిషన్ పనులను శనివారం తనిఖీ చేశారు. భవనాల డెమోలిషన్ సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని పరిసర ప్రాంతాల వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానిక రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని డ్రైన్ కాలువ నిర్మాణం పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ తనిఖీ చేశారు. నిర్దేశించిన సమయంలోపు ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఈఈ శేషగిరిరావు, ఏఈ ఫాజిల్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పార్కు స్థలాలను పరిశీలించిన కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం స్థానిక మాగుంట లేఔట్ ప్రాంతంలోని సైన్స్ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. సమీపంలోని భవన నిర్మాణాలను తనిఖీ చేసి అనుమతులను పరిశీలించారు. అలాగే కమిషనర్ నందన్ స్థానిక మినీ బైపాస్ ప్రాంతంలోని ఎన్టీఆర్ పార్కును సందర్శించారు. పార్కులోని వసతులు, సందర్శకులకు అందుతున్న సౌకర్యాలను కమిషనర్ పరిశీలించారు. అనంతరం పార్కు పరిసర ప్రాంతాలలో పాదచారుల మార్గాన్ని ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన దుకాణాలను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఎడి. నరసింహారావు, ఈఈ శేషగిరిరావు,డిఇ రఘురాం, ఏఈ ఫాజిల్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతిష్, టిపిబిఓ భారత రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భారీ వాహనాలతో తరచూ ట్రాఫిక్ కష్టాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** రోజు రోజుకి కావలి పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు పెరిగి పోతున్నప్పటికీ ట్రాఫిక్ విధి విధానాలు పట్టించుకోకుండా ప్రజలు ద్విచక్ర వాహన దారులు లారీలు ఇష్టానుసారంగా ప్రవర్తించి నడపడం విశేషం. కావలి ఓబయ్య హాస్పిటల్ రోడ్‌లో ఎన్నో ప్రముఖ వైద్యశాలలు, మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలు ఉన్నాయి. అయితే ఈ ప్రాంతం నిత్యము భారీ వాహనాలతో రద్దీగా తిరుగుతూ ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తున్నారు. ఇక్కడ నిరంతరం ట్రాఫిక్‌కి అంతరాయం కలుగుతున్నప్పటికీ దీనిపై సంబంధిత అధికారులు పట్టించుకోవాలని ప్రజలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగి అంబులెన్స్‌లో ఈ వైద్యశాల వైపు రావాలంటే ప్రాణాలు పోవాల్సిందే సరైన సమయానికి వైద్యశాలకి అంబులెన్స్ చేర్చే పరిస్థితి లేకపోవడంతో భారీ ప్రాణం నష్టం జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్కసారి ఉన్నతాధికారులు పర్యవేక్షించి, ఈ ప్రాంతానికి వచ్చే భారీ లారీలు, వాహనాలు రాకుండా అరికట్టేందుకు తగు చర్యలు కూడా తీసుకోవాలని కోరుతున్నారు.

# చేజర్ల మహేష్‌కు బీసీ నేతల ఘన సన్మానం

## 42 శాతం రిజర్వేషన్ల కోసం డిమాండ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చేజర్ల మహేష్‌కు నెల్లూరు నగరంలోని బిసి కార్యాలయంలో బీసీ నేతలు శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ పద్మజ యాదవ్, బీసీ సీనియర్ నేత అన్నంగి రమణయ్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రజిని, తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన మహేష్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మజ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలన్నారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు నడవడి ముత్యం గౌడ్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చేజర్ల మహేష్ మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా నేతలు ఉడతా శైలజ, వల్లెపు వెంకటేశ్వర్లు, అంకయ్య, సుధాకర్, గోపి, మల్లికార్జున, పాలకుర్తి శ్రీనివాసులు క్రాంతికుమార్, దేవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీదేవి,భూదేవి,అలఘునాధస్వామిల కళ్యాణోత్సవం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని తూర్పువీధిలో వెలసియున్న ప్రాచీనచరిత్ర కలిగిన శ్రీదేవి, భూదేవి సమేత అలఘునాధస్వామి ఆలయంలో శ్రణానక్షత్రం సందర్భంగా శుక్రవారం రాత్రి స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు విశ్వనాథం శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణోత్సవానికి నిత్యాన్నదాత, శ్రీ సాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి-జయమ్మ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఆలయ కళ్యాణమండపంలో అంగరంగవైభవంగా వేదమంత్రాలమధ్య శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవానికి అన్ని వీధులనుండి భక్తులు అధికసంఖ్యలో హాజరై తిలకించారు. కళ్యాణమండపం క్రిక్కిరిసేలా భక్తజనం పాల్గొన్నారు. కళ్యాణాన్ని వారంతా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించగా భక్తులకు స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు అందాలని, వారు సంతోషంగా ఉండేలా కంచి పరమేశ్వరరెడ్డి స్వామి, అమ్మవార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తమండలి సభ్యులు, అధికంగా భక్తులు పాల్గొన్నారు.

# గ్రామసేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

పెద్దపంజాణి,మేజర్ న్యూస్: పెద్దపంజాణి మండలం శివాడి గ్రా మంలోని గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక శంకర్రా యలపేట గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపులే బీసీ బాలికల సంక్షేమ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినం సందర్భంగా శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 240 మంది విద్యార్థినులకు బాక్సులు, చాక్లెట్స్ పంచిపెట్టి నెబ్యులైజర్, థర్మామీటర్,పల్స్ ఆక్సోమీటర్, బీపీ ఆపరేటర్ వంటి ఆరోగ్య పరికరాలను పాఠశాలకు బహుకరించారు. శంకర్రాయలపేటలో గల ప్రభుత్వ విలేజ్ క్లినిక్ కు కుర్చీలు, ఫ్యాన్లను ఉచి తంగా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి ప్రెసిడెంట్ వి.రామ మూర్తి, సెక్రటరీ ధనంజయ, ట్రెజరర్ కళ్యాణి, సభ్యురాలు ముని లక్ష్మమ్మ, కమిటీ సభ్యులు, పెద్ద పంజాణి ఎంపీపీ రెడ్డప్ప, ఎంపీడీవో బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో శారదాదేవి , ప్రముఖ సినీ గేయ రచయిత జొన్నవిత్తుల శ్రీ రామ చంద్ర మూర్తి, మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డి.వి.మునిరత్నం, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, పాఠశాల సిబ్బంది, సర్పంచ్ హరినాథ్, శంకర్రాయలపేట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**శాంతిపురం, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలోలి డా" సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో మొదలుపెట్టి, ఉపాధ్యాయులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానంచేశారు అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చి, ఏకపాత్రాభినయాలు నృత్యాలు నిర్వహించి ఉపాధ్యాయులను ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ గొప్పదనాన్ని తెలుపుతూ,విద్యార్థుల ఎదుగుదలే గురుదక్షిణ గా భావించే ఉపాధ్యాయులకు విద్యార్థులు ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని,తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయుల దగ్గర ఎక్కువ సమయం గడుపుతారని ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పిల్లలుగా భావించి వారి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేది గురువులేనని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యాలయ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో శనివారం ఉదయం యాగ శాలలో విశేష పూజలు, హార తులు, పూర్ణాహుతి కార్యక్ర మాన్ని ఆలయ స్థానాచార్యులు సాయినాథ్ గురుకుల్ ఆధ్వ ర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆల య ప్రాకారోత్సవం జరిపారు. యాగ శాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, అభిషేక్ గురుకుల్, సురేష్ గురుకుల్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపాలెం బీసీ కాలనీకి విద్యుత్ సౌకర్యం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఏకిస్త్రీపురం పంచాయతీ పరిధి లోని చింతలపాలెం గ్రామంలో కొద్ది నెల లుగా నెలకొన్న విద్యుత్ సమస్యను శుక్ర వారం విద్యుత్‌శాఖ అధికారులు పరిష్కారం చూపారని కాలనీ వాసులు పేర్కొన్నారు. గుక్కెడ నీటి కోసం ఆక్రందన అనే శీర్షికతో పత్రికలో వెలువడిన విషయం పాఠకులకు తెలిసినదే. చింతలపాలెం బీసీ కాలనీలో త్రాగునీటి సమస్యతోపాటు విద్యుత్ సమస్య నెలకొని ఉండడంతో అధికారులు దృష్టికి మీడియా ప్రతినిధులు తీసుకెళ్లడంతో విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పరిష్కారం దిశగా అడుగులు వేశారన్నారు.

## తుర్లపల్లి విఆర్ఓకు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** తుర్లపల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యంఆచారి పదోన్నతిపై పలమనేరు ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు.

## ప్రత్యేక ఆలంకరణలో వన వేణుగోపాలస్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడా రెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. క్షీరాబి, షేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :** బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కార్వేటి నగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని శోభారాణి అన్నారు. శనివారం వెదురుకుప్పం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సంకల్ప కార్యక్రమంలో భాగంగాచట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిల్లలకు పౌష్టికాహారం, పరిశు భ్రత, మహిళా సంఘాలు, ఫోక్సో చట్టం గురించి వివరించారు కార్యక్రమంలో సూపర్వైజర్ శకుంతల, పచ్చికాపలం ఎమ్మెస్కే హైమావతి, అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు... సిడిపిఓ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిడిపిఓ ప్రదీప హెచ్చరించారు. శనివారం నెత్త కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మిషన్ శక్తి సంకల్ప కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయు రాలు తులసి కుమారి ప్రారంభించారు. అనంతరం ఆమె బాలల హక్కుల గురించి వివరించారు. గుడ్ టచ్, కిషోర్ వికాసం, పోషణ కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రేవతి, అంగనవాడి టీచర్లు నీలాదేవి, దేవిక, సరళ, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గురువే ప్రత్యక్ష దైవం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** గురువే ప్రత్యక్ష దైవమని బృందావన్ సీనియర్ సెకండరీ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ కుమారి తెలిపారు. శనివారం ఉదయం పాఠశాల గౌరవ అధ్యక్షులు విజయ భాస్కర్, పాఠ శాల ప్రిన్సిపాల్ శైలజా కుమారి పాఠశాల డైరెక్టర్ ప్రియాతేజ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయ దినోత్సవా న్ని కళాశాల ప్రిన్సిపల్ శైలజ కుమారి విద్యార్థులు చేత పుష్ప గుచ్చాలను ఇప్పించి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలి యజేశారు. ప్రధానంగా కళాశాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగిని సుమతిని కళాశాల ప్రిన్సిపల్ ఎన్నిక చేసి అభినందించడం జరిగినది, ఈ కార్యక్ర మంలో భాగంగా వార్షిక క్రీడోత్సవం కళాశాల క్రీడా మైదానంలో పూజా కార్యక్రమంతో, కళాశాలపతాక ఆవిష్కరణతో వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలతో భరతనాట్యం, యోగాసనాలతో విద్యార్థులచే కవాత్తు నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవంతో పాటు, వార్షిక క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# గిరిజనసమస్యల పరిష్కార దినోత్సవానికి విశేషస్పందన : ఆర్డీవో





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో శనివారం ప్రత్యేకంగా డివిజనల్ స్థాయి గిరిజనుల సమస్యల పరిష్కారార్ధం ప్రత్యేక ఫిర్యాదు దినోత్సవంను స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని నిర్వహించగా జనంనుండి విశేషస్పందన లభించింది. అధికంగా గిరిజనులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ కార్యాలయానికి తరలివచ్చి ఆర్డీవోకు అర్జీలిచ్చి ఆయా సమస్యలను వివరించారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా, శిశుసంక్షేమ శాఖ, గిరిజనసంక్షేమ శాఖ సూచనలతో డివిజన్ స్థాయిలో ఈ సదస్సు నిర్వహిస్తామని ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ఉదయం 10గంటలకు ఈకార్యక్రమం ప్రారంభం కాగా మర్రిపాడు, సంగం, చేజర్ల , ఆత్మకూరు తదితర మండలాలకు చెందిన గ్రామాలనుండి అధికసంఖ్యలో గిరిజనులు తరలివచ్చి తమ భూముల, ఇతర రెవిన్యూసంబంధ సమస్యలను సంబంధించిన పత్రాలతో సహా అర్జీలిచ్చారు. నడికుడి-శ్రీకాళహస్తి రులుమార్గంలో భూములకు నష్టపరిహారం, భూములకు సంబంధించిన పాస్‌బుక్‌లు, తమ భూములను ఇతరులు ఆక్రమించుకున్నారని, ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు తదితర సమస్యలను వారంతా ఆర్డీవోకు వివరించారు. అన్నింటిని ఆర్డీవో పావని వారినుండి తెలుసుకొని సంబంధిత తహశిల్దార్లకు ఈ అర్జీలను పంపుతామని, ప్రాధాన్యతక్రమంలో సమస్యలు పరిష్కరిస్తామని ఆమె వారికి హామీ ఇచ్చారు. రికార్డుల ఆధారంగా, ప్రభుత్వ నియమావళి ఆధారంగా సమలస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని పావని పేర్కొన్నారు. నందవరం గిరిజనులు ఆగ్రామ తెలుగుదేశం నాయకుడు, మాజీ ఉపమండలాధ్యక్షుడు కోనంకి శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో వచ్చి తమ సమస్యలను ఆర్డీవోకు వివరించారు. అన్నింటిని పరిశీలించి పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో పావని ప్రజలకు హామీ ఇచ్చారు.

# అపుస్మా ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజిమెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఉపాధ్యాయదినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటాలాగే ఈదపా కూడా గురుపూజోత్సవంను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అపుస్మా డివిజన్ అధ్యక్షుడు కె.కోటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో అతిథులుగా అపుస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు ఎం.వి.సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీధర్, ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌పరిధిలోని 16 పాఠశాలలకు చెందిన 36 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికచేసి వారిని అతిథుల చేతులమీదుగా శాలువాలు, పుష్పగుచ్ఛాలు, మెమొంటోలు, ప్రశంశా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ప్రవేటు పాఠశాలలనుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికచేసి గురుపూజోత్సవం సందర్భంగా సన్మానించే ఈకార్యక్రమాన్ని ప్రతిఏటా తప్పకుండా ఘనంగా నిర్వహిస్తున్న అపుస్మా ఆత్మకూరు డివిజన్ నాయకులను అతిథులు అభినందించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని కూడా అభినందించారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర, వారందించే సేవలను అతిథులు వివరించారు. అత్యంత కోలాహలంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 700కుపైగా ప్రవేటు పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అపుస్మా జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు ప్రసంగించారు. అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హెచ్.వి.రమణారెడ్డి, రాష్ట్ర సంయుక్తకార్యదర్శి జి.ప్రభాకర్, జిల్లా కార్యదర్శి ఎస్.రామ్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు టి.సి.వి.సుబ్బయ్య, కార్యదర్శి పి.మల్లికార్జున, వివిద పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అపుస్మా నాయకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 9న అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు : సీడీపీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నాలుగు అంగన్‌వాడీ కార్యకర్తలు, 16అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు ఈనెల 9వతేదీన ఆత్మకూరులోని ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యులు జరుగుతాయని స్థానిక ఐసిడిఎస్ సిడిపివో సునీలత పేర్కొన్నారు. ప్రాజెక్టు పరిదిలోని ఏఎస్‌పేట మండలం కాకర్లపాడులో అంగన్‌వాడీ కార్యకర్తపోస్టు ఒకటి, ఏఎస్‌పేట మండలం పందిపాడులో ఒక అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు,చేజర్ల మండలంలోని పాడేరులో అంగన్‌వాడీకార్యకర్త పోస్టు, నాగుల వెల్లటూరులో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు, ప్రాజెక్టు పరిధిలో ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ళ, నాగులపాడు, జ్యోతినగర్,, పేరారెడ్డిపల్లి, ఆత్మకూరు పట్టణంలోని వందూరుగుంట-2, వాసిలి ఎస్‌టి, ఏఎస్‌పేట మండలం అనుమ సముద్రం-1, హసనాపురం, శ్రీకొలను-2, అక్బరాబాదు, సంగం మండలం వంగల్లుమెయిన్, వీర్లగుడి పాడు, సంగంబండారుమిట్ట, తరుణవాయి, మర్రిపాడు-2, చేజర్ల మండలం గొల్లపల్లి-2లలో ఈఖాళీ లుండగా గత నెలలోనోటిఫికేషన్ విడుదలచేయగా అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారని, వారికి కాల్‌లెటర్స్ అందజేశామని సునీలత పేర్కొన్నారు. కాల్‌లెటర్లు అందుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈనెల 9వ తేదీ ఉదయం 10గంటలకు ఆత్మకూరులోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సిడిపివో సునీలత కోరారు.



## వాటర్‌ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలిలోని హైస్కూల్ ప్రాంగణంలో వాటర్‌ట్యాంకు నిర్మాణానికి శనివారం సర్పంచ్ చెలికా రమాహరిబాబు భూమిపూజ చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొనగా సర్పంచ్ భూమిపూజ చేసి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. పనులను నాణ్యంగా, సకాలంలో జరిగేలా తాము పర్యవేక్షిస్తామని సర్పంచ్ రమాహరిబాబు పేర్కొన్నారు. ఈ ట్యాంకు నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు సమృద్ధిగా త్రాగునీరు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు.

## ఇంటిస్థలాలు,ఇళ్ళు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల మండలం పెరుమాళ్ళపాడుకు చెందిన గిరిజనులమన తమకు ఇంటినివేశనస్థలాలు, పక్కాగృహాలు, రేషన్‌కార్డులు లేవని, వెంటనే మంజూరు చేయించాలని ఆత్మకూరు ఆర్డీవోకు శనివారం ప్రత్యేక గిరిజన ప్రజాసమస్యల కార్యక్రమం సందర్భంగా వినతిపత్రం అందజేశారు. తమకు రేషన్‌కార్డులు, ఇంటిస్థలాలు, ఇళ్ళు లేవని గతంలో కూడా అధికారులకు వినతిపత్రాలు అందజేశామని, ఈప్రత్యేక గిరిజన సమస్యల పరిష్కారదినోత్సవం సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని వారు పేర్కొన్నారు. జనసేన నాయకుడు మామిళ్ళ ఆనంద్ ఆధ్వర్యంలో 17మంది గిరిజనులు (యానాదులు) ఆర్డీవో భూమిరెడ్డి పావనికి అర్జీ ఇచ్చి సమస్యలను వివరించారు. పరిశీలించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో వారికి హామీ ఇచ్చారు.

## మలిశెట్టి వెంకటేశ్వర్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ పట్టణ అధ్యక్షులు మాజీ ఎఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా కావలిలో ఉన్న ప్రముఖ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా పట్టణ నాయకులు, అలాగే వ్యాపార సంస్థలు, ఆర్యవైశ్య ప్రముఖులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖులు మాట్లాడుతూ.. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి స్థిరంగా నిలబడిన వ్యక్తి. కావలి పట్టణానికి తరమానికంగా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తకు ఆపద వచ్చినప్పటికీ నేనున్నాను. అంటూ భరోసా కల్పిస్తూ.. ఏ సమయములోనైనా సహాయం చేసేందుకు తను తోడుగా ఉంటాడని, పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేసే మంచి సేవా తత్పురులు మలిశెట్టి వెంకటేశ్వర్లు అని తెలిపారు.

## సచివాలయ ఉద్యోగుల నిరసన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రాణవాయువు లాంటి సచివాలయ ఉద్యోగుల శక్తిని నిర్వీర్యం చేస్తూ అధికార వర్గాలు ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ఆయా సచివాలయాల ఎదుట ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలతో కూడిన నిరసనవ్యక్తం చేశారు. ఈ సందరర్భంగా పలువురు మాట్లాడుతూ.. రోజురోజుకు సచివాలయాల ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని మరింత దిగజార స్తున్నారని వాపోయారు. గతంలో వలంటీర్లు ఒక క్లస్టర్కు పరిమితమై నిర్వహించిన విధులను సచివాలయ ఉద్యోగులకు ఒకటి కంటే ఎక్కువ క్లస్టర్లు మ్యాప్ చేసి బలవంతంగా విధులు అప్పగించడం దారుణమన్నారు. రాష్ట్రంలో మనసు చంపుకుని గత్యంతరం లేక 1.25లక్షల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని, లేదంటే దశలవారి పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లాకు వినతిపత్రం అందజేశారు.

# బీసీ వెల్ఫేర్ హాస్టల్ అడ్వైజరీ కమిటీ సమీక్షలో ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు బీసీ సంక్షేమ శాఖ అడ్వైజరీ కమిటీ అధికారులతో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోగల బీసీ వసతిగృహాల స్థితిగతుల గురించి, విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందుతున్న సదుపాయాల గురించి, మెరుగైన విద్య, భోజన, వసతి సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వింజమూరు బీసీ వసతి గృహం నందు చదువుతున్న మన ప్రాంత విద్యార్థులు పదవ తరగతి నందు 600 మార్కులకు గాను 584 మార్కులను సాధించి జిల్లాలోనే మొదటి ర్యాంకును, ఇంటర్మీడియట్ నందు 1000 మార్కులకు గాను 962 మార్కులను సాధించి జిల్లాలోనే 2వ ర్యాంకును సాధించారని అధికారులు ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఆ విద్యార్థులను ఎమ్మెల్యే అభినందిస్తూ భవిష్యత్తులో ఉత్తమ ర్యాంకులు సాధించాలని తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారులు ఉన్నారు.

# గెలుపోటములు ముఖ్యం కాదు

- టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి
- బాల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి శిక్షణ శిబిరం ప్రారంభం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని పోటీల్లో పాల్గొని చివరి వరకు పోరాటమే క్రీడా స్ఫూర్తి అని టిడిపి సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కోడూరుపాడు గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అండర్-19 బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 12, 13, 14 తేదీల్లో అనంతపురంలో అంతర్రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతున్నాయని ఈ పోటీలకు సంబంధించి పాల్గొనే జిల్లా టీంకు ఇక్కడ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. మూడు రోజులు పాటు ఈ క్యాంపు ఉంటుందని బాలురు, బాలికల టీంను ఎంపిక చేసి పోటీలకు పంపుతారన్నారు. ఈ పోటీల్లో క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి నెల్లూరు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ కోచింగ్ చైర్మన్ వివి శశిధర్, జాతీయ క్రీడాకారులు రవిరాజా, హెచ్ఎం ప్రకాష్, బాల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ రమేష్, మల్లికా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శకులుగా ముందుకురావడం సంతోషదాయకం

ఆర్డీఓ పావని





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో మార్గదర్శకులుగా పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకురావడం అత్యంత సంతోషదాయకమని, అందరికీ స్ఫూర్తిదాయకమని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రంలో పి4 కార్యక్రమం రూపొందించి తద్వారా దాతలను మార్గదర్శకులుగా, పేదకుటుంబాలను బంగారుకుటుంబంగా నామకరణం గావించి మార్గదర్శకులు బంగారుకుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం విధితమే. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఈనియోజకవర్గంలో దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మార్గదర్శకులుగా రావాలని పిలుపునిచ్చారు. దాంతో నియోజకవర్గవ్యాప్తంగా పలువురు దాతలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఆత్మకూరులో అధికంగా మార్గదర్శకులు, బంగారు కుటుంబాలు నమోదయ్యాయి. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఆత్మకూరు నియోజకవర్గంలోని మార్గదర్శకులను అభినందించారు. మార్గదర్శకులుగా నమోదైన వారిని ఒక ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఆర్డీవో పావని మాట్లాడుతూ.. మార్గదర్శకులుగా వచ్చిన వారు నిరుపేదకుటుంబాలను దత్తత తీసుకోనున్నారని, ఆయా కుటుంబాలను అన్నివిదాలా అభివృద్ధిపరిచేలా కృషిచేస్తారని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా ముఖ్యమంత్రి లక్ష్యమని, ఆమేరకు మార్గదర్శకులు తమ ప్రాంతంలోని గుర్తించిన బంగారుకుటుంబం నిరుపేదలను దత్తత తీసుకోవాలని, ఆయా కుటుంబాల్లో అందరూ పిల్లలు చదువుకునేలా, వారందరికీ ఆరోగ్యం అందేలా, అన్ని ప్రభుత్వ సంక్షేమకార్యక్రమాల ఫలాలు అందేలా చూడాలని, వారికి అన్ని అంవాలపట్ల అవగాహన పెంపొందించాలని, ఆకుటుంబాల ఆర్థికాభివృద్ధికి, ఉపాధికి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. పి4 కార్యక్రమం మంచిదని, పేదరికనిర్మూలనకు దోహదపడుతుందని, ముఖ్యమంత్రి దూరాలోచన మేరకు రూపొందించారని, పేదకుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకులు అక్కంమేరకు తమవంతుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తహశీల్దారు పి.పద్మజాకుమారి, ఎంపిడివో పి.రఫీఖాన్, అనంతసాగరం ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, ఏఎస్‌పేట ఎంపిడివో పి.ప్రసన్నకుమారి, సంగం తహశీల్దారు బి.సోమ్లానాయక్, పలువురు తహశీల్దార్లు, ఎంపిడివోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1, ఎల్ఐసి & సిబిడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# మార్కెట్ సమస్యలను పరిష్కరించాలి

- ఏఎంసీ చైర్మన్‌తో మార్కెట్ అసోసియేషన్ నేతల భేటీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మనుబోలు శ్రీధర్‌రెడ్డికి మార్కెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తాతిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు షేక్ గయాజుద్దీన్, వెంకటేశ్వర్లు, మాలెం మధుసూదన్ రెడ్డి, నాగేశ్వరరావు, రాంబాబు, గణేష్, బాలు, వంశీ, కొండ రాజీవ్, పెంచలయ్య హరికృష్ణ రెడ్డి తదితర వ్యాపారస్తులు ఘన సన్మానం చేశారు. నూతన అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెటింగ్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మార్కెట్లో ఉన్న అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తనపై నమ్మకంతో మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# కార్పొరేషన్‌కు వుడ్ చిప్పర్ మిషన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వ్యర్థాల తరలింపు ప్రక్రియలో ప్రధాన సమస్యగా మారిన భారీ చెట్ల కొమ్మల తరలింపును సులభతరం చేసేందుకు పారిశుధ్య కార్మికులకు వుడ్ చిప్పర్ మెషిన్‌ను అందుబాటులోకి తెచ్చామని కమిషనర్ వై.ఓ నందన్ శనివారం ప్రకటనలో తెలిపారు. పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్. పి. నారాయణ సూచనలతో ఏర్పాటు చేసిన వుడ్ చిప్పర్ మిషన్ సహాయంతో భారీ చెట్ల కొమ్మలను సైతం యంత్రంలో ఉంచి పొడిగా మార్చగలమని తెలిపారు. వుడ్ చిప్పర్ మెషిన్ వినియోగంతో వ్యర్థాల తరలింపు వాహనాలలో తక్కువ స్థలంలోనే చెక్క పొడిని డంపింగ్ యార్డులకు సులభంగా తరలించగలమని, మెషిన్ నుంచి సేకరించిన పొడిని సేంద్రియ ఎరువులుగా కూడా ఉపయోగించుకోవచ్చని కమిషనర్ వివరించారు.